# శని మహత్యము - ఎల్నాటి శని

- జ్యోతిష్య రత్న డా॥ వేణుగోపాల్‌రావు వీరమనేని

ఓం శం శనయే నమ: శని, శనీశ్వరుడు నవగ్రహాలలో ఒకడు, జ్యోతిష్య శాస్త్ర రీత్య శనికి ప్రత్యేక స్థానం గలదు. గావున శనిని గురించి పరిచయం చేయదలచి ప్రారంభిస్తున్నాను.

'శని' అనగానే ప్రతి ఒక్కరి మనస్సులో మెదిలే విషయాలు రెండు. ఏల్నాటి శని (సాడే సాత్ మరియు, శని దశ. వీటిని గురించి తెలుసుకోవాలంటే శని పుట్టుక, ప్రవర్తన, ప్రభావము తెలుసుకుందాము.

శని నపుంసగ్రహం, వాయుతత్వ గ్రహం, నల్లని దేహం, మందబుద్ధి గలవాడు. పెద్ద దంతములు, వికారంగ బిరుసైన రోమములతో ఉండును.

త్వష్ట ప్రజాపతి కూతురైన సంజాదేవి, సూర్యుల వివాహ అనంతరం, సూర్యుని కిరణముల వేడిని భరింపలేక తన చాయ (నీడ)కు ప్రాణం పోసి తండ్రి వద్దకు వెళ్లిపోతుంది. ఈ చాయాదేవి, సూర్యుల సంతానమే శని, సూర్యునకు పడమర వైపున దనుస్సు ఆకారపు మండలంలో నివసించును. కాశ్యప గోత్రస్తుడు, సౌరాష్ట దేశాదిపతి, ఒకసారి సూర్యుని మిగతా సంతానానికి శనికి మద్య గోడవ రావడం, ఆ గోడవలో శని కాలికి గాయం గావడం జరుగును. సూర్యుడు శనివైపు గాక మిగతా వారి వైపు ఉండటం జరుగుతుంది. ఆ గోడవలో జరిగిన గాయం వలన శని శాశ్వతంగా కుంటుకుంటూ నిదానంగ, శ్రమపడుతూ నడుస్తుంటాడు. అందుకని శనిని 'మందగమనుడని', "మంద" అని పిలుస్తారు. కాణో, కృష్ణ, సూర్యపుత్ర, శనైశ్చర, సౌరకాల మరియు చాయసుత అనే ఇతర నామాలతో గూడ సంబోదిస్తారు.

జ్యోతిష్య శాస్త్రరిత్యా శని మకర మరియు కుంభ రాశులకు, పుష్యమి, అనూరాధ మరియు ఉత్తరా భాద్ర నక్షత్రాంలకు అధిపతి, మిధున, కన్య మరియు వృషభ రాశులు మిత్ర క్షేత్రములు కర్కాటక, సింహారాశులు శత్రు స్థానములు, శని మిత్ర గృహాలు, శుక్ర, రాహు మరియు బుద శత్రుగృహాలు, రవి, చంద్రులు, గురు సమానభావంతో ఉండును.

గోచారరిత్యా జన్మరాశికి శని 1,2,4,5,7,8,9,10,12 స్థానాలు మంచివి గావని చెప్పుదురు. గాని ముఖ్యంగా జన్మరాశికి 12,1,2 స్థానాలలో శని సంచారం ఉన్నప్పుడు చాలా ఇబ్బందులు, విషమ పరిస్థితులుంటాయి ఈ సమయంను ఎల్నాటి శని అందురు. ఎల్నాటి శని అనగ 7సం॥ 6 నెలలు ఉంటుంది అది ఎలా అనగ శని 12 రాశులు చుట్టి రావడానికి 30 సంవత్సరాలు పడుతుంది శని ఒకోక్క రాశిలో 2 సం॥ 6 నెలలు నంచరించును, అలా చంద్రరాశికి ముందు (12వ స్థానం), జన్మరాశి (15 స్థానం) మరియు తరువాతి స్థానం (2 స్థానం)లో శని సంచారానికి 7సం॥ 6 నెలలు పడుతుంది. ఈ సమయంలో ఆరాశి వారికి శని ఇబ్బందులకు గురి చేయును. దీనిని ఏల్నాటి శని (సాడేసాత్) అని అందురు.

ఉదాహరణకు మీరు మిధున రాశిలో జన్మించినారనుకుంటే శని వృషభ రాశిలోకి ప్రవేశించినప్పటి నుండి కర్కాటక రాశిని దాటిపోయే వరకు 7సం॥ 6 నెలలు సమయం మిధున రాశి వారిని బాధించును.

మన జీవితంలో ఎల్నాటి శని రెండు నుంచి మూడు పర్యాయాలు వచ్చును. (90 సం॥లు బ్రతికి ఉన్నట్లయితే, ఎలాగంటే శనికి ఒక భ్రమణంనకు 30 సం॥లు పడుతుంది గాబట్టి) మొదటి 2సం॥ 6 నెలలు 12వ స్థానంలో ఉన్నప్పుడు చెడు ప్రభావం చూపును, అప్పుడప్పుడే మానసిక ఆందోళన ప్రారంభం అయ్యి మంచి నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం నశించి ఇబ్బందులు ప్రారంభమగును. జన్మరాశి (1వ స్థానం)లో ఉన్నప్పుడు ఆకారణకలహాలు, ఆస్థినష్టం, కుటుంబంలో మరణం, అనారోగం కలుగవచ్చు.

2వ స్థానం (చివరి 2 సం॥ 6 నెలలు) నిరాశ నిస్పృహలు, అపవాదులు, కొన్ని సమయాలలో ఆత్మహత్యకు ప్రేరణవంటివి జరుగువచ్చు. మొదటి రెండున్నర సంవత్సరాలు "శిరస్సు" వని అని, మద్య రెండున్నర సంవత్సరములు "జన్మ" శని అని, చివరి రెండున్నర సంవత్సరములు 'పాద' శని అందురు.

ఏల్నాటి శని బాల్యంలో వస్తె 'మంగు శని' అని యవ్వనంలో వస్తె 'పోంగు శని" అని, వృద్ధాప్యంలో వచ్చినట్లయితే 'మారక శని' అని చెప్పుదురు. ఇదియు గాక చంద్రరాశి నుండి 8వ స్థానంలోకి శని ప్రవేషించినచో 'అష్టమశని' అని నాలగవ స్థానంలోకి శని ప్రవేశించినచో 'ఆర్ధాష్టమ శని అని అందురు. గోచార రీత్య శని 3,6,10 మరియు 11 స్థానాలలో ఉన్నట్లయితే మంచి జరుగునని చెప్పుదురు. ఏల్నాటి శని సమయంను ఏడు భాగాలుగా విభజించి ఫలితాలు పరిశీలించినట్లయితే మొదటి 3 నెలలు 10 రోజులు.

అనారోగ్యం, ఆర్థిక సమస్యలు, తరువాతి 13 నెలలు ఉద్యోగ లాభం ఉండవచ్చు. తదుపరి 1 సం॥ 8నెలలు 10 రోజులు మానసిక ఆందోళన, అవమానం 1 సం॥ 4 నెలలు 20 రోజులు ఆర్థికంగ కోలుకోవచ్చు. 1 సం॥ 1 నెల 10 రోజులు అనారోగ్యం, సమయానికి డబ్బు చేతికి రాకపోవచ్చు. 10 నెలలు సంతోషంగ గడపవచ్చు, చివరి 6 నెలలు 20 రోజులు ఆర్థిక సమస్యలతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం.

ప్రధానంగ ప్రభావం చూపే అంశాలు : ఆయుష్షు, జీవనోపాయం, మరణం, సేవకులు, బందికాన, ప్రవాసం, నీచ విద్య, దుఖం: అదర్మం, అనాచారము, కార్యభంగము, రాక్షసత్వవము, వ్యసనం, అతి త్రాగడు, కళ్ళలో అనారోగ్య లక్షణాలు, కుటుంబ తగాదాలతో మానసికంగ కృంగిపోవడం.

జాతక రిత్యా ఎవరైతే పుష్యమి, అనురాధ మరియు ఉత్తరాభాద్ర నక్షత్రాలలో జన్మించినవారు, శని మకర లేక కుంభ రాశులలో ఉన్నవారు మరియు మకరం లేక కుంభ లగ్నాలలో జన్మించిన వారికి శని ప్రభావం అంతగ ఉండకపోవచ్చు.

జాతక రిత్యా శని మహాదశ నడుస్తున్న వారికి (శని మహాదశ 19 సం॥లు) ఏల్నాటి శని గూడ తోడైనట్లయితే, దీనికి తోడు శని మహాదశ, శని అంతర్థగా ఉండె ఎల్నాటి శని వచ్చినట్లయితే వారి బాధలు వర్ణణాతీతం. అతిగా బాధలు పడవలసి రావచ్చును.

ఏల్నాటి శని ప్రభావం ఎంతటిదో తెలుసుకోవాలంటే శని మహాత్మమును వివరిస్తాను. పూర్వము ఉజ్జయినిపురంను విక్రమార్క మహారాజు పరిపాలిస్తుండెడివాడు. ఒక రోజు రాజ మందిరంలో పండితులు, మంత్రులు మరియు ప్రజలు కూర్చోని ఉండగ మహారాజుకు నవగ్రహాంల గురించి తెలుసుకోవాలనె తపనతో అక్కడి పండితులను నవగ్రహాలలో ఎవరు శ్రేష్టులని అడిగినారు. అక్కడి పండితులు ఒక్కోక్కరులేచి ఒక్కొక్క గ్రహం గురించి ఈ విధముగ తెలియ చేయుచున్నారు.

మొదటి పండితుడు, మహారాజా! గ్రహాలలో శ్రేష్టుడు సూర్యుడు, ఎవ్వరైన భక్తితో సూర్యుని ఆరాదించునట్లయితే విఘ్నములు తొలగును, వ్యాదులన్ని నయమగును. మిగతా గ్రహాలన్ని సూర్యుని అజ్ఞని పాటిస్తారు గావున సూర్యుడు గొప్పవాడని చెప్పగానె రెండవ పండితుడు లేచి గ్రహల అన్నింటిలోకెల్ల చంద్రుడె గొప్ప అని చెప్పసాగెను.

సాక్షాత్తు శంకరుడె తమ మస్తకంనందు ధరించెను. చంద్రుడు పదహారు కళలచే పేరోంది. మహారూపవంతుడుగ ఉండును. నిర్మల హృదయంతో అందరికి మంచి చేయాలని చెప్పగానె మూడవపండితుడు కుజుడే గొప్పవాడని చెప్పినాడు. కుజుడు చాల సామర్థ్యం గలవాడు క్షత్రియుడు, బలవంతుడు అధిక కోపం గలవాడు భక్తితో పూజించినను రక్షించును, కోపగించినట్లయితే ప్రమాదాలు జరిపి ప్రాణాలు తీయుటకు గూడ వెనుదీయడు. నాల్గవ పండితుడి అభిప్రాయం ప్రకారం బుధుడు చాలా బలవంతుడు, అన్ని గ్రహాములకు శిరోమణివంటివాడు, బుధునికి కోపంరాదు, పరోపరారి, ఐశ్వర్యంను అందించును గావున బుధుడే గొప్పవాడని చెప్పినాడు. ఐదవ పండితుడి ప్రకారం 'గురుడు' అందరికంటె పెద్దవాడు, గురుని యాజ్ఞను ఇంద్రాది దేవదులు గూడ పాటిస్తారు. గురుని స్మరించినట్లయితె దు:ఖమును తొలగించి సుఖమును ప్రసాదించును, గురుడు బ్రాహ్మణజాతికి చెందినవాడు గురువాక్యమును అందరు పాటింతురు, పూజాతురు గ్రహంలలో కెల్ల గురుడు పూజ్యుదు. ఆరవపండితుడు 'శుక్రుడు' బహు మంచి వాడని, రాక్షసులకు ఉపకారము చేయడం గాక మరణించిన తన భక్తులను సంజీవిని మంత్రంచే పునర్జీవుతులను చేయును. శుక్రుని పూజించిన వారికి దు:ఖ దారిద్ర్యములు తొలగిశక్తి సామర్థ్యాలను ప్రసాదించును శుక్రుడు ఉత్తమమని, చెప్పినాడు.

అన్నియు విన్న విక్రమార్క మహరాజు పండితులారా మీరన్నది నిజమే గాని ఇందులో నేను ఎవ్వరిని పూజించాలి అనిప్రశ్నించెను. అప్పుడు మరొక పండితుడు లేచి మహారాజా రాహుకేతువులు అందరిలోను శ్రెష్టులు వారి చర్యలు అధ్భుతంగ ఉంటాయి. వీరిరువురు రాక్షస జాతివారు. వారిని చూచినంత మాత్రముననె సూర్యచంద్రులు గడగడలాడుదురు.

రాహుకేతువుల వలన గ్రహణాలు ఏర్పడడాన్ని మనందరం ప్రత్యక్షంగ చూస్తున్నాము గదా. వీరు ఇద్దరు అతి క్రూరులు జనులను మిక్కిలి బాదింతురు గావున వీరిని పూజింపవలెననని చెప్పినాడు. అది విన్న మరోక

పండితుడు లేచి గ్రహలన్నింటికన్న శనీశ్వరుడె చాల గొప్పవాడు, శనీశ్వరుడి కృప ఎవ్వరిపైన కోపంగ ఉండునో వారికి నానా ఇబ్బందులు కలుగచేయును. సంసారం చెడిపోవునట్లుగ చేయును. శని దేవుడు మహ కోపం గలవాడు ఆయనను పూజింపని వారికే అపజయంను కలుగచేయును. సంసారం చెడి పోవునట్లుగ చేయును. సర్వనాశనం చేయును. శని జన్మించినప్పుడు ఆయనదృష్టి తన తండ్రియగు సూర్యునిపై పడగానె దేహమెల్ల రంధ్రములతో నిండిపోయెను, సూర్యుని రథసారది కుంటి వాడయినాడు, గుఱ్ఱములు గృడ్డివయినవి. ఎప్పుడాయిన దృష్టి మరలినచో వారందరు మాములుగా మారినారు. అని పండితుడు వివరింపగానే విక్రమార్క మహారాజు అట్టి అపవిత్రుడగు పుత్రుడు బుట్టి తండ్రికి యేమి ప్రయోజనము ? వాడు పుత్రుడు గాడు శత్రువు అని రకరకాలుగా దూషించినాడు.

అదే సమయంలో శని దేవుడు విమానంలో ప్రయాణిస్తూ రాజుగారి మాటలు విని రాజు సభలోకి వచ్చినాడు. అది గమనించిన విక్రమార్క మహారాజు శనీశ్వరని పాదములకు తన శిరస్సు వంచి నమస్కారం చేయబోయెను. శనీశ్వరుడు కోపంతో రాజా నీకింత మదమా, నన్ను నిందించుచువా! నీ గర్వమును అంతమొందించుటకు కన్యారాశిలో ప్రవేశిస్తున్నానని వెడలిపోయినాడు.

విక్రమార్క మహరాజు చాలా భయపడినాడు, ఒక నెల రోజుల తరువాత శనీశ్వరుడు కన్యారాశిలో ప్రవేశించును. అది విక్రమార్కుని, జన్మరాశికి అది 12వ స్థానం అప్పుడు పండితులందరు వచ్చి విక్రమార్కుని చేరి మహారాజ మీకు ఏడున్నర సంవత్సరములు శని ఇబ్బంది పాలు చేయును. మీరు బాదల బారి నుండి బయట పడాలంటే వెంటనే శనికి పూజ చేయవలయును అని చెప్పినారు. అందులకు విక్రమార్క మహారాజు పండితులారా ఎన్ని చేసినను శని నన్ను క్షమించదు, ఎలాగా జరుగాలని ఉందో అలా జరుగుతుందని.... ఒక రోజు మధ్యాహ్నం శనీశ్వరుడు మారువేషమున గుర్రములు అమ్మువాని మాదిరిగ ఉజ్జయిని నగరం చేరుకొని బేరమాడిరి. విక్రమార్క మహారాజు విషయం తెలుసుకొని ఒక్క గుర్రమును కొనదలచి పరిక్షించెదని చెప్పి గుర్రంపై నెక్కి అటు ఇటు త్రిప్పి ఒక దెబ్బ కొట్టెను. వెంటనే గుర్రము వాయువేగమున ఆగకుండ పోయి అరణ్యములో నదీతీరంలో ఆగినది. రాజు గుర్రం దిగి చూడగానే గుర్రం, నది మాయం అయ్యినవి, ఆరోజు చీకటిలో అక్కడే గడిపి తెల్లవారిన తరువాత నడుచుకుంటు తమాలింద అమ నగరమును చేరును. ఆ నగరంలో ఒక వైశ్యుడి ఇంటి ముందు అరుగుపై కూర్చుండెను, విక్రమార్కుడు ఎప్పుడైతే అరుగుపై కూర్చున్నాడో ఆ సమయం నుండి ఆ వైష్యుడి వ్యాపారం చాలా అధిక లాభంతో జరుగుతున్నది. అది గమనించిన ఆవ్యాసారి, ఈ వ్యక్తి ఎవరో వచ్చి మా ఆరుగుపై కూర్చున్న సమయం నుండి వ్యాపారం బాగున్నది. అని భావించి, విక్రమార్కుని ఉద్దేశించి నీవెవ్వరు అని అడిగిన వెంటనే నేను క్షత్రియుడను, దూరదేశము నాది, ప్రయాణబడలికతో ఇక్కడ కూర్చున్నాను అని విక్రమార్కుడు చెప్పినాడు.

విక్రమార్కుని ఇంటిలోకి పిలిచి భోజనం వంటి సపర్యలు చేసి వివరాలు తెలుసుకోన్నాడు. అంతటితో విక్రమార్కుని నిజాలు తెలుసుకున్న వ్యాపారి తన కుమార్తె అలౌకికను ఇచ్చి పెండ్లి చెయ్యాలని నిర్ణయించుకున్నాడు. రాజును విశ్రమించమని హంసతూలిక తల్పంతో గూడిన పడక ఎర్పర్చిన గదిలోకి పంపివాడు. తరుపరి వ్యాపారి కుమార్తె నగలతో అలంకరించుకోని గదిలోనికి వెళ్ళి రాజును తన శృంగార చేష్టలతో కదిలించాలని ప్రయత్నించినది గాని తాను గాడ నిద్రలో ఉన్న విషయం గ్రహించి తన మెడలోని ముత్యాలహారంను తీసి హంసతూలికా తల్పం యొక్క కొయ్య హంస మెడలో వేసినది. రాజు ఆమె ప్రవర్తనను నిద్రలో ఉన్నటుల నటిస్తూనే గమనించి ఆమె వెళ్ళిన తరువాత మనస్సులో చాలా బాధపడినాడు. ఈ యువతి కామిని నేను మాత్రం సత్యధీరుడను ఇలా జరిగింది ఏమిటనే బాధతో కళ్ళు తెరిచి చూడగానే హంస కొయ్యకు ఉన్న ముత్యాల హారమును, ఆ కొయ్య హంస సజీవంగా మారి హారమును, తిని వెంటనే నిర్జీవమైన కొయ్యగా మారినది. అయ్యే ఇలా జరిగిందేమిటి, దాని నోటిలోని హారమును లాగుకుందామంటే పరుల నోటి ఆహారం గదా అని తీసుకోలేక పోతిని అని బాధపడినాడు. ఎవ్వరికి చెప్పినను నమ్మరు గదా ఎలా అని చింతిస్తూ నిద్రించినాడు.

ఉదయాన్నే ఆవైద్యుడి కుమార్తె హారం కొరకు తిరిగి వచ్చి చూచినది గాని హారం లేదు. కోపంతో అలౌకిక రాజును విపరీతంగా దూషించినది. వెంటనే తండ్రికి జరిగిన విషయం చెప్పినది.

ఆ వ్యాపారి విపరీతమైన కోపంతో విక్రమార్క మహారాజును తన సేవకులతో కొట్టింది ఆ హారం గురించి అడిగించగ హారం తీయలేదని చెప్పినాడు. వ్యాపారి ఇకలాభం లేదని తలచి ఆ రాజ్యంసకు రాజైన చంద్రసేనుని వద్దకు తీసుకొని విచారించమని కోరెను. అయినను విక్రమార్క మహారాజు సమాధానం ఒక్కటే నేను ఆ హారము తీయలేదు. నా గ్రహచారం బాగా లేక ఇన్ని కష్టాలను అనుభవిస్తున్నాను. ఇందులో నా తప్పులేదని ప్రాదేయపడినాడు. అయినను చంద్రసేన మహారాజు నమ్మక కాళ్ళు మరియు చేతులు ఖండించి అరణ్యంలో వదిలివేయమని ఆదేశించినాడు. విక్రమార్కుడు వేదనతో నీటిలో నుంచి భయటపడిన చేపమాదిరిగ గిలగిలాడెను అయ్యే శనీశ్వరా ఎంత పని చేసితివి అని భాదపడుచున్న సమయంలో ఆదారిలో వెళ్లె కొందరు బాటసారులు కొంచెం ఆహారం, నీరును అందించినారు. ఆహారం ఇచ్చిన వారి వివరములు తెలుసుకున్న చంద్రసేన మహరాజు వారిని దండించెను. అలాగ నెల రోజులు గడిచినది. విక్రమార్క మహారాజు విపరీతంగ దుఖించుచు శనీశ్వరుని ప్రార్తించసాగెను. శని దేవునికి దయవచ్చి చంద్రసేనుని హృదయం ద్రవించునట్లుగా చేసెను. ఆనాటి నుండి ఆ రాజు విక్రమార్కునకు ప్రతి దినము అన్నోదకములు ఇయ్యవలసినదని భటులకు అజ్ఞాపించెను. రాజాజ్ఞతో భటులు మరియు ఆగ్రామ ప్రజలు ప్రతి దినము అన్న పానీయములు అందించిరి. ఈ విధముగా రెండు సంవత్సరంలు గడిచినది.

ఒక రోజు గాండ్లవాని కోడలు ఎడ్లబండి ఎక్కి ఆ త్రోవలో ప్రయాణిస్తూ విక్రమార్కు మహారాజును గుర్తించినది ఎందుకంటె ఆమే ఉజ్జయిని నగరం పుట్టిల్లు. గుర్తించిన వెంటనే దగ్గరికి వచ్చి చాల దు:ఖించి జరిగిన విషయములు అన్నియు తెలుసు కొని తన బండిలో అత్త వారింటికి తీసుకొని పోయినది. అది చూసిన అత్తమామలు చాల బయపడి వద్దని చెప్పినారు. గాని కోడలు అత్తామామలకు ఇతను ఉజ్జయిని నగరం మహారాజు విక్రమార్కుడు, ఇతను ధర్మనీతితో తన ప్రజలను కన్న బిడ్డల వలె కాపాడు వాడు మనము తప్పని సరిగా కాపాడవలెనని వేడుకొంది. ఇది అర్థం చేసుకొని గాండ్ల వాడు చంద్రసేన మహారాజును చేరి, మహారాజ ఊరి బయట పారవేసిన చేతులు కాళ్ళులేని వాడిని చూస్తే జాలివేస్తున్నది. నేను తీసుకొచ్చి మా ఇంటి వద్ద ఉంచుకొని సపర్యలు చేస్తాను అని వేడుకొనగానే సరేనని రాజు అంగీకరించినాడు. గాండ్ల వాడు ఇంటికి వచ్చి ఓ విక్రమార్క మహారాజా! మా ఇంటిలో గానుగ ఎల్లప్పుడు తిరుగును గావున నీవు అగానుగపై కూర్చోని ఎద్దుల నదిలించుచుండుము మీకు అన్ని కాలాల్లో అన్న వస్త్రములనిస్తానిని చెప్పినాడు.

ఈ విదముగా ఏడు సంవత్సరములు గడిచినది. ఒక రోజు సాయంత్రం విక్రమార్కుడు “దీపజ్యోతి” రాగమును ఆలపిస్తూ భగవంతుని పూజింప సాగెను. ఆరాధనా మహిమవే పట్టణంలో దీపాలు అన్నియు తమంతట తామె వెలిగెను. ఆ నగరమంతయు దీపావళి పండుగవలె తోచెను. ఆసమయంలో చంద్రసేన మహారాజు కుమార్తె పద్మసేన ఒంటిస్తంభపు మేడపై నుండి గమనించి, ఎందుకు దీపములు వెలుగుచున్నవో తెలుసుకోమని పరిచారికలను పంపినది. పరిచారికలు తిరిగి తిరిగి పాటలు పాడుతున్న విక్రమార్కుని చూసి వెళ్ళి వివరించిరి. వెంటనే రాజకుమారి రథంను పంపి తన వద్దకు తీసుకొని రమ్మని చెలికత్తెలను ఆదేశించినది. వీరు వెళ్ళి విక్రమార్కుని అడగడం జరిగింది, అప్పుడు తన పాటను ఆపి వేయగానే దీపాలన్ని ఆరిపోయినవి. రాజకుమారి కోరికను పరిచారికలు విన్నవింపగ విని అంగీకరించి వారితో కలిపి పద్మసేన ఒంటిస్తంభం మేడలోనికి చేరి ప్రతి రోజు పాటల కచేరీలు పెట్టింది ఆనందించెను. అదే సమయంలో చంద్రసేన మహారాజుకు గూడ ఆవిషయం తెలిసినది.

విక్రమార్కుడు తనలో బాధ పడుతున్నాడు. ఓ పరమేశ్వరా నాకీ కష్టాలు తీరేదెప్పుడు. ఉజ్జయినికి నేనెన్నడు చేరగలను అని బాధపడుతున్న ఆసమయానికి ఏడున్నర సంవత్సరాలు పూర్తి అయినందున శనీశ్వరుడు వచ్చి విక్రమార్కా ఇప్పుడు నామహత్యము తెలిసినదా అని అడిగెను. అది చూసిన విక్రమార్కుడు శనిని మ్రొక్కడానికి చేతులు లేనందున మొండిదేహంతో శని కాళ్ళ వద్దకు పొర్లాడినాడు. అప్పుడు శనీశ్వరుడు విక్రమార్క మహారాజు భక్తికి మెచ్చినామ పరం కోరుకోమని అడిగినాడు. దానికి విక్రమార్కుడు శని దేవా నేటి నుండి ప్రజలను నీవు కష్టపెట్ట వద్దని కోరినాడు. రాజా చాల ఉత్తముడవు ఎందుకంటే నీకాళ్ళు చేతులను గాని నీ రాజ్యంను గాని కోరకుండా ప్రజల గురించి బాధపడుతున్నావు నాకు చాలా సంతోషంగా ఉన్నది. నీ శరీరం పూర్వం కన్న దృఢంగా వచ్చునట్లు చేసెదను, అని ఆశీర్వదించెను.

విక్రమార్క మహారాజా! నేను గర్వపడె వారిని, స్వార్థపరులను బాధిస్తాను. అదియు గాక నీవు పడిన కష్టాల కంటె దానవులెందరినో కష్టపెట్టినాను అని చెప్పినాడు.

శనీశ్వరుడు తను గురు దేవుని ఎలా ఇబ్బంది పెట్టినాడో విక్రమార్కునికి వివరించినాడు. ఒకరోజు ఉదయం శని దేవగురువు బృహస్పతి వద్దకు బోయి గురుపర్యా నేను మీ జన్మ రాశిలోకి వస్తున్నాడు ఏడున్నర సంవత్సరాలు నన్నుమన్నింప వలయును అని వేడుకోగ, గురుడు అన్నాడు శనీశ్వరా వద్దు నీవు రావద్దు అని శనికి, చెప్పెను. గాని శనీశ్వరుడన్నాడు గురువు గారు మిమ్ములను ఆశించక పోతే నన్ను అందరు పక్షపాతి అని అంటారు. అని వేడుకొన్నాడు. దానికి గురువు అయితే ఒకటింబావు జాము మాత్రమే నాలో నీవు ప్రవేశించు అని చెప్పినాడు దానికి శనీశ్వరుడు అంగీకరించానడు. గురుడు అనుకున్నాడు స్నానం సంధ్యావందనం పూర్తయ్యే సరికి ఒకటిన్నర జాము అయిపోతుందని అని భావించినాడు.

గురుడు భూలోకమునకు వచ్చి గంగానదిలో స్నానం చేసి తీరంనకు చేరుకున్నాడు, ఆసమయంలో శని మారువేషంలో వచ్చి రెండు పుచ్చకాయలు గురునికిచ్చినాడు అవి జోలెలో వేసుకొని నడుస్తున్నాడు. ఆ సమయంలో ఆ సమీప పట్టణంలోని రాజు గారి కుమారుడు మంత్రి కుమారుడు ఇరువురు ఆడుకోవడానికి పోయి ఇంటికి రానందులకు చింతించి వెదకడానికి భటులను పంపినాడు. అదే సమయంలో శని ప్రభావంచే గురువు జోలెలోని పుచ్చకాయలు భటులకు రాజు, మంత్రి గార్ల కుమారుల నరికిన తలల మాదిరిగ కనిపించెను, అది చూసిన భటులు గురుడు ఎంత చెప్పిన రాజు గారి కొలువులో ప్రవేశపెట్టినాడు. రాజుగారు కోపంతో బృహస్పతికి మరణశిక్ష విధించెను. భటులు మరణశిక్ష అమలు చేయాలని ఏర్పాట్లు చేస్తున్న సమయంలో గురుడు భటులారా ఇది నా గ్రహచారం వలన జరిగింది మీరు నా మరణదండన ఒక జామున్నర వాయిదా వేయగలరు నేనెవరో తెలుస్తుంది. అట్లయిన మీకు 10 వేల రూప్యములు బహుమానం ఇచ్చెదను.

ఒకటింబావు జాము తరువాత రాజుగారి కుమారుడు. మంత్రిగారి కుమారుడు రాజమందిరానికి చేరుకున్నారు. అది చూసిన మహారాజు గురువుకు విధించిన శిక్షను ఆపివేసినాడు. గురువు రాజ మందిరానికి వచ్చి రాజును ఆశీర్వదించినాడు. అప్పుడు శనీశ్వరుడు గురుడి పాదములకు మ్రొక్కి ఏమి జరిగినది అనగా శనీశ్వరా కొద్ది సేపటిలోనే నేనింతగా భాదపడినాను ఏడున్నర సంవత్సరాలు ప్రజలు ఎలా భరిస్తారు. అని అన్నాడని శని దేవుడు విక్రమార్కుడికి జరిగిన విషయం వివరిస్తాడు. అలాగే శివునితో గల అనుభవాన్ని ఈ విధముగ చెప్పినాడు.

శివుడి జన్మరాశి రీత్యా శని ప్రవేశ సమయం ఆసన్నమైనది. ఆసమయంలోని శని శివుడి వద్దకు పోయి ఓమాహాదేవ మీ యందు ప్రవేశిస్తాను ఆజ్ఞను దయ చేయుడు అనిన నీవు నన్నేమి చేయలేవు అనినాడు, శనీశ్వరుడు ప్రవేశించు సమయం తెలుసుకొని పర్వతాలలో దాక్కొని కొంత సమయం తరువాత బయటకు వచ్చి శనీశ్వరా నన్నేమి చేయలేక పోతివి గదా అని అనినాడు. అందుకు శని, మహదేవా నీ పేరు చెప్పితేనే ముల్లోకములు గడగడలాడును నాకు భయపడి దాగుండవలసి వచ్చినది కదా అని చెప్పినాడు. అది విన్న శంకరుడు శని నీ తేజమును అర్థం చేసుకున్నాను దయచేసి నన్నొదలి పొమ్మని చెప్పినాడు.

విక్రమార్కా విన్నరా శివుడే కాదు, శ్రీరామ చంద్రునికి ఎల్నాటి శని ప్రారంబం కాగానే అరణ్యవాసం పోవడం కొన్ని రోజులు సీతాదేవికి దూరం గావడం జరిగినది.

విక్రమార్క మహారాజా రావణాసురుని కథ చెప్పుతాను విను అని రావణుని గురించి చెప్పినాడు. రావణాసురుడు నవగ్రహాలను తెచ్చి తన పండుకొనే మంచం క్రింద బోర్ల పరుండ పెట్టి పైన నిద్రించుచున్నాడు. ఒక రోజు నారదుడు చూసి ఏమి శనీశ్వరా ఏమి ఈ దశ నీకు, రావణాసురుడు నీకంటె బలవతుడా అని అనగా శనీశ్వరుడు నారదా! నేను బోర్లపరుండి నందున ఏమి చేయలేక పోతున్నాను, నన్ను వెలకిల చేసి చూడు నాపరాక్రమమును చూపెదను. అని అనినారు. దానికి నారదుడు రావణాసురిని వద్దకు పోయి రావణా మీ వంటి వీరుడు పగవారి వీపు మీద పరుండుట మంచిది గాదు, వీరుడివి అయితే నవగ్రహాలను వెలకిలా పడవేచి వాటిపై పరుండవలెనని తేల్పెను రావణుడు నారదుడు చెప్పినట్లు చేసినాడు. ఆరోజు నుండి శని ప్రభావంచే పుత్రమిత్ర సపరివారంతో సహా తాను గూడ అంతమెందెను అని తెల్పినాడు.

శనీశ్వరుడు హరిశ్చంద్రునకు 12వ స్థానంనకు చేరగానే కౌశకుని వలన రాజ్యం పోయి, భార్య పిల్లలను,

విక్రయించి కాటికాపరి అయినాడు. నలదమయంతులు విడిపోవడానికిశనీశ్వరుడే కారణము. దేవేంద్రుని కూడా గౌతమ ముని భార్యపై మోహం కల్గించి ఋషి శాపంను పొందుట శనీశ్వరుని వలన కలిగెను. ఇలాగ చాల మంది దేవతలు, విక్రమార్కునికి ముందున్న రాజులు శని దేవుని ప్రభావం ఎలా ఉన్నదో శనీశ్వరుని ద్వారా స్వయంగా తెలుసుకున్న విక్రమార్కుడు, శనీశ్వరు పాదములపై పడి నమస్కరించి, నీ దయవలన నేను మారిపోయాను, ప్రజలందరు సుఖంగ ఉండాలనే కోరిక నాకున్నది దయచేసి ఇబ్బందులు పెట్టవద్దని కోరుకున్నాడు. అప్పుడు శనీశ్వరు చెప్పినాడు నా ఈ మహోత్యమును చదివినను, వినినను నాప్రభావం వారిపై ఉండదని చెప్పినాడు.

విక్రమార్క మహారాజు చంద్రసేన మహారాజు కుమార్తె పద్మసేనను ఇచ్చి వివాహం చేసి ఉజ్జయిని నగరానికి పంపిస్తారు. ఈ విధముగా ఏల్నాటిశని, శని ప్రభావం గురించి తెలుసుకున్నారు గదా. వీటి నుండి ఎలా బయటపడాలి కష్టనష్టాలను ఎలాగ తగ్గించుకోవచ్చో ఇక్కడ వివరిస్తాను దానికి ముందుగ వచ్చే ఉగాది నుండి ఎవ్వరెవ్వరికి ఈ ఏల్నాటి శని ఉండవచ్చో తెల్సుకుందాము.

ప్రస్తుతం శని మిధున రాశిలో ఉన్నాడు, 26.05.2005 కర్కాటక రాశిలోకి వస్తాడు. దీని ప్రభావంతో మిధునరాశి, కర్కాటక రాశి మరియు సింహరాశి వారిపై ఎల్నాటి శని ప్రభావం ఉంటుంది. మృగశిర నక్షత్రం 2,3 పాదములు ఆరుద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పుబ్బ మరియు ఉత్తర నక్షత్రాలలో జన్మించిన వారిపై ఎల్నాటిశని ప్రభావం ఉంటుంది.

ఎల్నాటిశనికి శాంతి ప్రక్రియలు ముఖ్యంగా శనికి ప్రీతికరమైన పనులు చేయడం, శనికి ఇష్టం అయిన వస్తువులను దానం చేయడం లాంటివి చేయవచ్చు.

ప్రతిరోజు కాకులకు బెల్లంతో కలిపిన నల్ల నువ్వులు పెట్టగలరు మంచి స్వచ్ఛమైన నీలంను వెండితో చేయించి కుడి చేతి మధ్య వ్రేలికి ధరించి కేజింబావు నల్ల నువ్వులు దానం ఇయ్యవలయును. నవగ్రహాలలోని శని గ్రహమునకు నువ్వుల నూనెతో శని త్రయోదశమి రోజున లేక శనివారం రోజున తైలాభిషేకం చేయించవలయును, వీలును బట్టి శనీశ్వరాలయం వెళ్ళి తోచిన విధముగా పూజ చేయించ గలరు. వీలుపడని వారు మాత్రం ప్రతిరోజు ప్రాత: కాల సమయంలో శని రహస్య స్తోత్రము పఠించగలరు.

నమస్తే కోణసంస్థాయ పింగళాయ నమోస్తుతే
నమస్తే బభ్రురూపాయ కృష్ణాచయ నమోస్తుతే
నమస్తే రౌద్ర దేహాయ నమస్తే శాంత కాయచ
నమస్తే యమ సంజ్ఞాయ నమస్తే సౌరయేవిభో
నమస్తే యమ సంజ్ఞాయ శనైశ్చర నమోస్తుతే
ప్రసాదం మమ దేవేశ దీపస్య పుణతస్యచ

ప్రతి శనివారం ఉదయం తల స్నానం చేసి నల్లని వస్త్రం ధరించి నెయ్యి, ఆముదం, నువ్వుల నూనెల మిశ్రమంతో గూడిన ఇనుప గరిటలో ఎఱుపు నలుపు, తెలుపు కలిపి వత్తులు వేసి గదిలో పడమట దిక్కులో శని దీపం ఉంచినచో శని శాంతి జరిగి సుఖ సంతోషాలతో జీవింతురు.